మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



# ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులదే కీలక బాధ్యత

## -కలెక్టర్ వల్లూరు క్రాంతి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి టౌన్, మార్చి 27, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సెక్టార్ అధికారులతే కీలక బాధ్యత ఉంటుందని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం సంగారెడ్డిలోని కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని సంగారెడ్డి, పటాన్చెరు పరిధిలోని సెక్టార్ అధికారులకు మాక్ పోలింగ్‌పై ఎల్‌సిడి ప్రొజెక్టర్ ద్వార శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ సెక్టార్ అధికారులకు సాంకేతిక అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలు సజావుగా ముగిసేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల రోజు ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు ఎన్నికల ఏజంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలన్నారు. ప్రతి సెక్టార్ అధికారులకు 12 పోలింగ్ స్టేషన్‌ల పరిధి ఉంటుందని, సెక్టార్ అధికారులు ప్రతి పోలింగ్ స్టేషన్‌లో మౌలిక సదుపాయాలు, ఓటరు లిస్టు ముందుగా పరిశీలించాలన్నారు. పిఓలకు ఏప్రిల్ 1న, ఏపిఓలకు ఏప్రిల్ 2వ తారీఖులలో ఎన్నికల శిక్షణ ఉంటుందని, అధికారులు విధిగా శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో ట్రైనింగ్ సామాగ్రి అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజా రాణి, ఆర్డీఓలు, నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## నాచారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం హుండీ లెక్కింపు

**వర్గల్, మార్చి 27, ప్రభాతవార్త :** వర్గల్ మండలంలోని నాచారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నాచారం గుట్ట హుండీ లెక్కింపు బుధవారం నిర్వహించారు. 64 రోజులకు గానూ రూ. 10,68,968 అదాయం వచ్చిందని అలయ వర్గాలు తెలిపాయి. హుండీ లెక్కింపు కార్యక్రమంలో అలయ కార్యనిర్వహణ అధికారి అన్నపూర్ణ, ఉమ్మడి మెదక్ జిల్లా దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమిషనర్ శివరాజ్,అలయ సిబ్బంది సుధాకర్, నరేందర్, పాండు, నరసింహులు, భ్రమరాంబికా సేవా సమితి సభ్యులు, హైదారాబాద్ భక్తులు పాల్గొన్నారు.



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

## పన్ను చెల్లించలేదని ఫంక్షన్‌హాల్‌కు తాళం వేసిన మున్సిపల్ అధికారులు

**చేర్యాల,మార్చి 27,ప్రభాతవార్త :** చేర్యాల పట్టణంలోని పియంఆర్ ఫంక్షన్ హాల్‌కు మున్సిపల్ అధికారులు బుధవారం తాళం వేశారు.చేర్యాల మున్సిపాలీటికి ఆస్తి పన్ను చెల్లించకుండా ఫంక్షన్ హాల్ నడిపించుకుంటున్నారని ఇంచార్జీ మున్సిపల్ కమీషనర్ గోల్కొండ నర్సయ్య సిబ్బందితో కలిసి వెళ్ళి ఫంక్షన్ హాల్‌కు తాళం వేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ స్కూల్స్,కాలేజీలు, ఫంక్షన్‌హాల్స్, పెట్రోల్ బంకులు, సినిమా థియేటర్లు, ఇండ్లకు సంబంధించిన పన్నులు మార్చి31లోగా చెల్లించి 90శాతం రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మేనేజర్ ప్రభాకర్,శ్రీనివాస్,శశిప్రీతం, గంగాధర్, వెంకటేశ్, శ్రావణ్‌లు ఉన్నారు.



ఫంక్షన్‌హాల్‌కు తాళం వేసిన మున్సిపల్ అధికారులు

# తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ రమేశ్



నర్సాపూర్ఎంపిడివో కార్యాలయంలోఅధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ కమేశ్ తదితరులు



నర్సాపూర్ఎంపిడివో కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

**నర్సాపూర్ ,మార్చి 27.ప్రభాతవార్త:** వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రమేశ్ అధికారులను ఆదేశించారు. బుదవారం నర్సాపూర్ఎంపిడివో కార్యాలయంలో నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మండల అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిఫల్ కమీషనర్,వార్డు అధికారుల తో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రమేశ్ మాట్లాడుతూసిఎస్ శాంతకుమారి తాగునీటి సమస్యలపై జిల్లాల వారిగా చేపడుతున్న చర్యలపై విడియో కాన్ఫరెన్స్ ద్వార ఆదేశించిన మేరకు జిల్లా కలెక్టర్, సలహాలు, సూచనలు పాటిస్తూ క్షేత్ర స్థాయిలో తాగునీటి సమస్యలను నివారించేందుకు పకడ్బందిగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవీ కాలం ప్రారంభమయినందున నీటి ఎద్దడి తలెత్తే అవకాశమున్న గ్రామాలను ముందస్తుగా గుర్తించి మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా అయ్యేలా చూడాలన్నారు. అలాగే గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాల్లో మరల రిఫీట్ కాకుండా చూడాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా చివరిలో ఉన్న గ్రామాల్లో నీటి సరఫరాకు ప్రత్యామ్నాయంగాఏర్పాటు చేయాలని అన్నారు.మిషన్ భగీరథ ఏఈలు అన్నిగ్రామాలు తిరిగి తాగునీటి సరఫరాలో కలిగె సమస్యలను గుర్తించి సరిచేయాలన్నారు.తాగునీరు వృథా చేయకుండా ఎలా ఉపయోగించాలోగ్రామాల్లో ఎంపివో,పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారుల సమక్షంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి నీరు వృధా చేయకుండా వాడుకోవడం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో మధులత,డిఎల్‌పివో యాదయ్య,ఎంపివో వైద్య శ్రీనివాస్, మున్సిఫల్ కమీషనర్ జైత్‌రాంనాయక్,ఆర్‌డబ్ల్యు ఎస్ డిఈ కిషన్, ఏఈ లక్ష్మిప్రసాద్, పిఆర్ ఏఈ స్వామిదాస్, వార్డు అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు నీడలో నిఘానేత్రాలు

## -చొరవచూపితే సమస్య పరిష్కారం



**జోగిపేట, మార్చి 27, ప్రభాతవార్త:** కత్తికన్నా కలం మిన్న..కలం కన్నా నిఘానేత్రం మిన్న... ఇప్పుడున్న పరిస్థితులకు ఇది అనుకూలంగా అన్వయమౌతుంది. కారణం చాలామట్టుకు నేరాల్లో సిసి కెమెరాలే కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈలాంటి పరిస్థితుల్లో సిసి కెమెరాలపై ప్రత్యేక దృష్టి ఎంతో అవసరం. ఆదరాబాదరాగా సిసి కెమెరాలు ఏర్పాటుచేసి, అనంతరం వాటి నిర్వహణను విస్మరిస్తే పరిస్థితులు మరీ దారుణంగా ఉంటుంది. ఇందుకు ఉదాహరణంగా జోగిపేట పట్టణాన్ని పేర్కొనవచ్చు. జోగిపేట పట్టణంలో సుమారు నాలుగు సంవత్సరాల క్రితం ముఖ్యమైన ప్రాంతాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. అనంతరం దాదాపుగా పట్టణమంతా కవర్ అయ్యేవిధంగా వీటిని ఏర్పాటు చేశారు. జోగిపేట పోలీసులు64, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 22 కెమెరాలను ప్రధాన కూడళ్ళతోపాటు అవసరమనుకున్న ప్రాంతాల్లో ఏర్పాటు చేసి, వీటన్నింటినీ జోగిపేట పోలీస్‌స్టేషన్‌కు అనుసంధానించారు. రెండు సంవత్సరాలపాటు ఈ కెమెరాలు సక్రమంగానే పనిచేసినప్పటికీ, ఆ తరువాత వాటి నిర్వహణ ఖర్చులు చెల్లించకపోవటం, ఇందులో పెద్దమొత్తంలో కెమెరాలు చెడిపోవటంతో జరిగింది. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం కేవలం కొన్ని మాత్రమే పని చేస్తున్నాయి. ఈ కెమెరాల నిర్వహణకు జోగిపేట పోలీస్‌స్టేషన్‌లో రెండు మానిటర్లను ఏర్పాటు చేయటంతోపాటుగా అవసరమైన ఎక్విప్‌మెంటును కూడా ఏర్పాటుచేశారు. ప్రస్తుతం ఇందులో ఓ మానిటర్‌కూడా పనిచేయటం లేదు. ఒకవైపు సిసి కెమెరాలు పనిచేయకపోవటం, జోగిపేటలో దొంగతనాలుకూడా పెరగటం జరుగుతుంది. ఇంటికి తాళాలువేసి వెళ్లాలంటేనే ఇక్కడిభయం జంకుతున్నారు. అలాగే రాత్రి వేళల్లో ఇండ్లముందర నుంచే బైకులు ఎత్తుకెళ్లటం, పెట్రోలు ఎత్తుకెళ్ళటంలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ పరిస్థితుల్లో కొంతమంది కౌన్సిలర్లు తమ తమ వార్డులలో తమ స్వంత ఖర్చులతో సిసి కెమెరాలు ఏర్పాటు చేయిస్తున్నారు. జోగిపేటలోని పదవ వార్డులో కౌన్సిలర్ పట్లోల్ల రేఖాప్రవీన్ తమ వార్డులో స్వంత ఖర్చులతో సిసి కెమెరాలను ఏర్పాటు చేయించారు. సిసి కెమెరాల ఏర్పాటు, వాటి నిర్వహణ భారం కావటంతో ఇంతకుముందు ఉన్న సిఐ జోగిపేట పట్టణానికి చెందిన పలువురు వ్యాపారస్తులనుంచి విరాళాలు స్వీకరించినప్పటికీ వాటిని ఏర్పాటు చేయలేదన్న ఆరోపణలున్నాయి. సిసి కెమెరాలు సక్రమంగా పనిచేస్తే పోలీసులకు ఎలాంటి సంఘటనలైనా చేధించటం సులభమౌతుంది. దాదాపుగా ఇప్పుడున్న పరిస్థితుల్లో జరుగుతున్న పలు నేరాలలో సెల్‌ఫోన్లతోపాటు సిసి కెమెరాలు కీలకంగా మారాయి. జోగిపేటలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు సంపూర్ణంగా పనిచేయాలంటే సుమారుగా అరలక్షకుపైగా ఖర్చవనున్నట్లు తెలుస్తుంది. జోగిజేట ఎస్ఐ, సిఐలు చొరవ తీసుకుంటే సిసి కెమెరాలు పనిచేసేలా కృషి చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.

## జహీరాబాద్‌లో కర్ణాటక మంత్రికి ఘన స్వాగతం

### -మంత్రిని సన్మానించిన చైర్మన్ గిరిధర్‌రెడ్డి



జహీరాబాద్‌లో కర్ణాటక మంత్రి డాక్టర్ ప్రకాశ్ పాటిల్‌ను సన్మానిస్తున్న చైర్మన్ గిరిధర్‌రెడ్డి

**జహీరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** హైద్రాబాద్ నుంచి కర్ణాటకలోని గుల్బర్గాకు వెళుతున్న కర్ణాటక రాష్ట్ర వైద్య, విద్యాశాఖామాత్యులు డాక్టర్ శరణు ప్రకాష్‌పాటిల్, గుల్బర్గా పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాధాకృష్ణ, కర్ణాటక రాష్ట ఎమ్మెల్సీ ఆనంద్‌లన బుధవారం రాష్ట్ర ఫిలిండెవలప్‌మెంట్ సంస్థ చైర్మన్, ఎంపిపి అధ్యక్షులు ఎన్ గిరిధర్‌రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. జహీరాబాద్‌లో కర్ణాటక మంత్రి, ఎంపి అభ్యర్థి, ఎమ్మెల్సీలను స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డి, ఎంపిపి అధ్యక్షులు, ఎంపిటిసి సభ్యులు, కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

**నర్సాపూర్ ,మార్చి 27 .ప్రభాతవార్త:** నర్సాపూర్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఈమేరకు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా శ్రీధర్‌రెడ్డి ఎన్నికకాగా ఉపాధ్యక్షులుగా ఇక్బాల్ అలీ జాఫర్, ప్రదాన కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి,సంయుక్త కార్యదర్శిగా ప్రభు, కోశాధికారిగా సుధాకర్,స్పోర్ట్స్ కల్చరర్ సెక్రటరీగా బాలకృష్ణ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కాగా కార్యవర్గ సభ్యులుగా అంజిరెడ్డి, ఖాజా మోహినొద్దీన్, శంకర్‌రెడ్డి,ఏ.శ్రీనివాస్, శ్రీనివాస్, ప్రకాష్ లను ఎన్నుకోవడం జరిగింది.

# రైతులకు ఎల్లప్పుడు అండగా ఉంటాం

**బెజ్జంకి, మార్చి 27, ప్రహాతవార్త :** అధికారంలో ఉన్నా లేకున్నా రాష్ట్ర ప్రజలకు, రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని కరీంనగర్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఇటీవల కురిసిన వడగండ్ల వానతో నష్టపోయిన వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించి పంటలు నష్టపోయిన రైతులను ఓదార్చారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. గతంలో మండు వేసవిలో సైతం చెరువులను మత్తళ్లు దూకించిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఎన్నో నాటకాలు వేసి అధికారంలోకి రాగానే నాటకాలను విస్మరిస్తుందన్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చివరి దశలో ఉన్న వరి పంటలకు కాల్వల ద్వారా సాగునీరు అందించి రైతులను అదుకోవాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్‌రెడ్డి, లింగాల లక్ష్మణ్, శ్రీనివాస్‌గుప్తా, బోయినపల్లి శ్రీనివాస్‌రావు, తిరుపతి రెడ్డి, రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, కచ్చు రాజయ్య, లక్ష్మారెడ్డి,సంజీవరెడ్డి,దేవయ్య, శ్రీనివాస్, అంజిరెడ్డి,మోహన్, స్వామి, సుదర్శన్ తిరుపతి, సాయి, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## బీరప్ప కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**చేర్యాల (దూల్మిట్ట),మార్చి 27,ప్రభాతవార్త** మండలంలోని లింగపురం గ్రామం బీరప్ప గుడిలో జరిగిన కళ్యాణ మహోత్సవానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల ఆచార వ్యవహారాలను సంరక్షించుకునేందుకు కురుమలు తరచూ ఇలాంటి ఉత్సవాలు జరపడం అభినందనీయమన్నారు.బీరప్పస్వామి పండుగకు పురాతన కాలం నుంచి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు.అంతకు ముందు పండితులు ప్రత్యేకంగా ఆహ్వానించి ఆశీర్వదించారు.ఆయన వెంట బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## రైతులకు సాగు నీరు వెంటనే అందించాలి

### -డిసిసిబి చైర్మన్ -చిట్టి దేవేందర్‌రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న డిసిసిబి చైర్మన్ దేవేందర్‌రెడ్డి

**కొండపాక, మార్చి 27, ప్రభాతవార్త :** తపస్‌పల్లి రిజర్వాయర్ నుండి రైతులకు సాగు నీటిని కొండపాక మండలంలోని 11 గ్రామాకు డి4 కెనాల్ ద్వారా వెంటనే అందించాలని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి ప్రభుత్వాని కోరారు. బుధవారం కొండపాక డిసిసిబి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రైతులు వేసిన పంటలు సాగు నీరులేక ఎండిపోతున్నాయని అయన అవేదన వ్యక్తం చేశారు. తపస్‌పల్లి రిజర్వాయ్ నిర్మాణం సమయంలో ఉన్న విధంగా కొండపాక మండలంలోని 11 వేల ఎకరాలకు సాగు నీటిని అందించేల నిబంధనాలు ఉన్నప్పటికిని కొంత మంది నాయకులు, రైతుల వల్ల కొండపాక రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు.జనగామ నియోజకవర్గ కా ంగ్రెస్ నాయకులు కొంత మంది రైతలను రెచ్చగొట్టి కొండపాక వైపు నీరు వచ్చె కాలువలో మట్టితో పూడ్చి వేయడం సరికాదన్నారు. ఈ విషయన్ని డిఈ అంజయ్యతో మాట్లాడగా రెండు రోజుల్లో మట్టిని తొలగించి సాగు నీరు అందిస్తామని తెలిపారన్నారు. అధికారులు ఇచ్చిన మాట ప్రకారం సాగు నీరు ఇవ్వకుంటే మారో రెండు రోజుల్లో నిరహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు. ఇలాంటి చర్యలు పునరవృతం కాకుండా డ్యామ్ వద్ద గేట్లను ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ అమరేందర్, ప్యాక్స్ డైరెక్టర్‌లు బూర్గుల సురేందర్, మిద్దె శంభయ్య, నర్సింహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# వీడిన తంప్లూర్ హత్యకేసు మిస్టరీ

## - ఆస్తి కోసమే హత్య చేసిన నిందితుడు

**టేక్మాల్,మార్చి 27, ప్రభాతవార్త:** ఓ మహిళ ముఖంపై దారుణంగా దాడి హత్య చేసిన సంఘటన మిస్టరిని టేక్మాల్ పోలీసులు చేధించారు. ఈనెల 21వ తేదిన టేక్మాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తంప్లూర్ గ్రామానికి చెందిన దుబ్బగళ్ల సంగమ్మ (46) అనే మహిళను సంగమ్మ ఆడబిడ్డ కూతురు భర్త వట్పల్లి మండలం మర్వెల్లి గ్రామానికి చెందిన యోసు (39) అనే వ్యక్తి పోలీసుల విచారణలో తేలింది. మృతురాలు భర్త చనిపోవడంతో నాకు వాట వస్తుందని కోర్టులో కేసు వేసింది. మృతురాలు ఆడబిడ్డ ఆ విషయంలో 20 తేది నాడు స్పెండర్ బైక్‌పై మృతురాలు సంగమ్మ, నిందితుడు యోసు జోగిపేట లాయర్‌ను కలిసేందుకు వెళ్లగా అక్కడ లాయర్ లేక పోవడంతో తిరిగి తంప్లూర్‌కు వచ్చారు. నిందితుడు సంగమ్మ ఆడబిడ్డ కూతురు భర్త యోసు పథకం వేశాడు. సంగమ్మ హత్య చేస్తే వచ్చే భూమి మొత్తం యోసు భార్య అమ్మదే (అత్తదే) అవుతుందని అనుకున్నాడు. ఒంటరిగా ఉంటున్న సంగమ్మ ఇంటికి అప్పుడప్పుడు వస్తు ఉండేవాడు. ఈనెల 21న రాత్రి తెల్లవారు జామున 3.30 నిమిషాలకు ఇంట్లోకి చోరబడి సుత్తేను తీసుకోని తలపై కొట్టడంతో అమె అక్కడే రక్తపు మగుడులో ఉండగా బీరువాను పగులగొట్టి బంగారు ఆభరణాలను జేబులో పెట్టుకొని పరారైనట్టు విచారణలో తెలిందన్నారు.

నిందితున్ని అదుపులోని తీసుకోని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కేసు మిస్టరీని చేధించడంలో సహకరించిన పోలీ సులను పోలీసు అధికారులు అభినంధించారు. ఇందులో అల్లాదుర్గం సిఐ రేణుకరెడ్డి, ఎస్ఐ మురళి సిబ్బంది ఉన్నారు.



నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపుతున్న దృశ్యం

# రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్న ఎమ్మెల్యే హరీష్‌రావు

## -డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు

**సిద్దిపేట రూరల్, మార్చి 27, ప్రభాతవార్త :** స్వంత నియోజకవర్గంలో రైతులు రోడ్డు ఎక్కుతున్న పట్టించుకొని ఎమ్మెల్యే హరీష్‌రావు పక్క నియోజకవర్గంలో రైతులపై మొసలి కన్నీరు కార్చటం సిగ్గుచేటని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు. బుధవారం అయన విలేకరులతో మాట్లాడుతూ రైతులకు నీరు ఇవ్వడం లేదని రైతుల వద్ద మొసలి కన్నీరు కార్చటం హరీష్‌రావు దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో రెండు రిజర్వాయర్లు ఉన్నప్పటికీ చెరువులు, కుంటులకు నీరు చేరు విధంగా కాలువలు తవ్వకుండా కాలయాపన చేస్తూ రైతుల ఉసురు తీశాడన్నారు. 5 యేండ్లు నీటిపారుదశాఖ మంత్రిగా పని చేసిన హరీష్‌రావు రైతులకు ఒరగబెట్టిందేమిలేదన్నారు. హరీష్‌రావు మంత్రిగా ఉన్న సమయంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా అదుకుంటుందన్నారు. బిఅర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై సిఎం రేవంత్‌రెడ్డి విచారణ జరిపిస్తున్నారని త్వరలోనే బిఅర్ఎస్ నాయకులకు జైలు శిక్షతప్పదన్నారు. సమావేశంలో బత్తుల మల్లేష్, కోదాడి రమేష్,శ్రీనివాస్‌రెడ్డి, గోనెపల్లి రాజు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్

## మల్కాజ్‌గిరి ఎంపి అభ్యర్థిని మెజార్టీతో గెలిపించుకుంటాం

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 27, ప్రభాతవార్త: తెలంగాణ భవన్‌లో బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అధ్యక్షతన మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పరిచయ కార్యక్రమం 7 నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్ కుమార్, కార్పోరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీకి కార్యకర్తలే అండగా నిలబడ్డారని పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎవరైతే తోడుగా ఉంటారో వారిని ఎప్పటికీ మర్చిపోమని తిరిగి మళ్ళీ అఖండ మెజార్టీతో బిఆర్‌ఎస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రాబోతుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తనకు ఆరోగ్యం సహకరించకున్న కూడా మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్న ఉద్దేశ్యంతో సంకల్పించుకున్నానని చెప్పారు. అలాగే ఏడు నియోజకవర్గాల్లో అందరూ ఎమ్మెల్యేలు, కార్పోరేటర్లు, నాయకలు కృషిచేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ట్రేడ్ యూనియన్



సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు

పేట్ బషీరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త: ఈ నెల 19 తేదీన రాష్ట్ర కమిటీ తెలంగాణ రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ రంగాల కార్మికుల ట్రేడ్ యూనియన్ సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఇసుక ధరలు పెరిగిన సందర్భంగా కార్మికులకు పనులు లేకుండా పోయాయని, కార్మికులు ఇబ్బంది పడుతున్నారని విన్నవించుకోవడం జరిగింది. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇసుక రేట్లను తగ్గించినందుకు సభ్యుల అందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని యూనియన్ వ్యవస్థాపక, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇ.చిన్నారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఆదాం బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.ఆంజనేయులు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎన్.మధుసుధన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.నగేశ్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు పి.సంపత్‌రెడ్డి, కార్మికులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్‌కు తరలివెళ్లిన కంటోన్మెంట్ బిఆర్‌ఎస్ శ్రేణులు



కంటోన్మెంట్ నుంచి తెలంగాణ భవన్‌కు తరలివెళ్తున్న బిఆర్‌ఎస్ శ్రేణులు నివేదిత, జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, మార్చి 27 ప్రభాతవార్త: లోక్ సభ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని బుధవారం తెలంగాణ భవన్‌లో తలపెట్టిన మల్కాజిగిరి పార్లమెంట్ సన్నాహక సమావేశానికి 5వ వార్డులోని గృహలక్ష్మి కాలనీ, దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత నివాసం నుంచి బిఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్ళారు. ఈ ర్యాలీని బిఆర్‌ఎస్ నాయకురాలు దివంగత లాస్య అక్క నివేదిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు బి.నారాయణ, చొల్లేటి రమేశ్, పెంట శ్రీహరి, వాజీద్, భాస్కర ముదిరాజ్, ఖదీర్‌వన్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిల అభివృద్ధికి తోడ్పడే కాంగ్రెస్‌కే జాతీయ బిసిదళ్ మద్దతు

**జాతీయ బిసిదళ్ జాతీయాధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి**



నరేందర్‌రెడ్డికి తమ మద్దతులేఖను అందజేస్తున్న కుమారస్వామి, నారాయణ, సింహాద్రి, సాయియాదవ్, కులసంఘాలు

నాంపల్లి, మార్చి 27 ప్రభాతవార్త : బిసిలకు అండగా ఉంటున్న కాంగ్రెస్ పార్టీకే త్వరలో జరుగబోయే లోక్ సభలో ఎన్నికల్లో జాతీయ బిసిదళ్, అనుబంధ సంఘాల సంపూర్ణ మద్ధతు ఉంటుందని జాతీయ బిసిదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం బిసిదళ్ వివిధ విభాగాల నాయకుల బృందం ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసి మద్ధతు ప్రకటిస్తూ లేఖను అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమేర్పడిన వందరోజులలోపే బిసిలకు 17 కార్పొరేట్‌లను ఏర్పాటు చేసిన ఘనత రేవంత్‌రెడ్డి ప్రభుత్వానిదే అన్నారు. పార్టీ హామీ మేరకు సామాజిక ఆర్థిక కులగణనకు ముందుకువచ్చి ఉత్తర్వులు జారీచేయడం, భవిష్యత్తులో బిసిలకు అన్నిరంగాలలో మరింత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడానికి కట్టుబడి ఉన్నట్లు ప్రభుత్వం తెలపడం కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. వేంనరేందర్‌రెడ్డిని కలిసిన బృందంలో గాంధీనారాయణ, సింహాద్రి, వెంకటరమణ, రాజారాం, సాయియాదవ్, మహిళా కార్మిక విభాగాల అధ్యక్షులు, వివిధ కులసంఘాల ప్రతినిధులున్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగితే ఉపేక్షించం

**సెంట్రల్‌జోన్ డీసీపీ అక్షాన్స్ యాదవ్**



ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్న డీసీపీ అక్షాన్స్ యాదవ్

ముషీరాబాద్, మార్చి 27, ప్రభాత వార్త: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదని, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాన్స్ యాదవ్ హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బుధవారం ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని భోలక్‌పూర్‌లో సీఐఎస్‌ఎఫ్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌లతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇందిరానగర్ బొంతల బస్తీ, గుల్షన్‌నగర్, పద్మశాలికాలనీ, సుప్రీం హోటల్ తదితర సమస్యాత్మక ప్రాంతాలలో పర్యటించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ ప్రజలెవరూ ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వ్యక్తులపై పోలీసులు ఉక్కుపాదం మోపుతారని తెలిపారు. రౌడీ షీటర్లు, మత ఘర్షణలకు పాల్పడే వారిని ఎన్నికల సమయంలో బైండోవర్ చేస్తామని, వారిపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతామని, వారిని ఎప్పుడు పోలీస్‌స్టేషన్‌కు పిలిచినా రావాలని అన్నారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో అడిషనల్ డీసీపీ ఆనంద్, చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్, ముషీరాబాద్ ఎస్‌హెచ్‌ఓ నిరంజన్, చిక్కడపల్లి ఎస్‌హెచ్‌ఓ సీతయ్య మరియు ఎస్ఐలు, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు స్ఫూర్తిదాయకం

**వి.టి విజయ్ కుమార్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లకు ఆహ్వానం అందజేత**



జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ఆహ్వానపత్రిక అందజేస్తున్న కమిటీ సభ్యులు

అత్తాపూర్ మార్చి27, ప్రభాతవార్త : బాబు జగ్జీవన్ రామ్ సేవలు యువతకు స్ఫూర్తిదాయాకమని రాజేంద్ర నగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. బుధవారం స్వర్గీయ తులసిరామ్ తనయుడు వి.టి విజయ్ కుమార్, నూతన డైరీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లను రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 5న ఆరంఘర్ చౌరస్తాలో నిర్వహించి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు రావాలని ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ,కార్యవర్గం పచ్చ నర్సింగ్ రావు, పోయిల జీవన్ దాస్ ,కోరని దయానంద్ ,టీఆర్ శ్రీరాములు, ఎడ్లకాడి సూర్యం, గోల్కొండ రాజ్ కుమార్, ప్రేతమ్ రాజ్, ఉపేందర్, సుమన్, చంద్రశేఖర్, పంబాల రాజు, బాబు రావు, రమేష్, గౌతమ్, తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే తలసానికి ఆహ్వానపత్రికను అందజేస్తున్న సమాజ సేవా ట్రస్ట్ ప్రతినిధులు

## పేదలకు సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయం

**ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్**

అడ్డగుట్ట, మార్చి 27 ప్రభాతవార్త: పేద ప్రజల కోసం నిరంతరం పలుసేవా కార్యక్రమాలు చేపట్టేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శ్రీనివాస్ సమాజ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల ఏప్రిల్ 10 నుంచి డివిజన్ బి.కె.గూడ పార్కు వద్ద నిర్వహించ తలపెట్టనున్న ఉచిత భోజనం, చలివేంద్ర ప్రారంభోత్సవానికి హాజరు కావాలని బుధవారం మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో ట్రస్ట్ ప్రతినిధులు ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీలు పార్థసారథి, క్రిష్ణారెడ్డి, క్రిష్ణదేవ్ గౌడ్ అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు నాటక సమితి ఎవ్వరిదీ పాపం? నాటిక ప్రదర్శన



నాంపల్లి, మార్చి 27 ప్రభాతవార్త : ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏజి ఆఫీసు, హైదరాబాద్ వారిచే బుధవారం మధ్యాహ్నం ఆఫీసులోని ఆరుబయలు రంగస్థల వేదికలో ఎవ్వరిదీ పాపం? నాటిక అద్భుతంగా ప్రదర్శించారు. నందిరాజు పద్మలతా జయరాం రచన, మంజునాథ్ దర్శకత్వంలో రూపొందిన ఒక ఫ్లాట్‌లో నివశిస్తూ హత్యకు గురైన ఒంటరి మహిళచుట్టూ అల్లబడిన ఈ కథాంశం ఒక ఫిర్యాదు ఆధారంగా పోలీసులు రంగంలోకి దిగి అనుమానితులందరినీ విచారించి కేసును ఛేదంచి నేరస్తుడిని అరెస్టు చేయడం ఈ నాటిక ముగుస్తుంది. ఇందులో మంజునాథ, రామకృష్ణ, వరలక్ష్మి, సుధారాణి, పద్మలతా, కృష్ణంరాజు, శంకర్, ప్రేమ్‌కుమార్, వాసు దేవన్ అద్భుతంగా నటించి విచ్చేసిన ఆఫీసు ఏజీలు, డిఏజిలు ఉద్యోగుల ప్రశంసలందుకున్నారు. ప్రదర్శనానంతరం నటీనటులను జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

## చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి క్రైస్తవ సోదరుల మద్దతు



కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 27, ప్రభాతవార్త: చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్‌కాలనీ డివిజన్ నుండి ముఖ్య నాయకులు క్రిస్టియన్ సోదరులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపిస్తామని మద్దతు తెలియజేస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్, అనిల్‌రెడ్డి, మల్లేష్, ఇశ్రాయిల్, సత్యరాజు, శామ్యుల్, నాగభూషణం, ఫరూఖ్, నాగరాజు, కేబుల్ సాయి, ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీలేని ఆహార పదార్థాలను అందించి అవార్డులు పొందడం అభినందనీయం

**మానవ హక్కుల కమిషన్ పూర్వ చైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య**


చిక్కడపల్లి, మార్చి 27 ప్రభాతవార్త: ప్రజలకు విశేషంగా సేవలందిస్తున్న గుర్తించి సత్కరించుకోవడం మంచి సంప్రదాయమని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ పూర్వ చైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యపన్నుల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి కావాల్సిన అవసరాలను గుర్తించి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి యశోధా ఆర్గానిక్స్ సంస్థ అధినేత జి.అశోక్‌కుమార్‌కు ఇన్నోవేటివ్ బిజినెస్ అవార్డు' అందించి సత్కరించే కార్యక్రమం జరిగింది. దికనెక్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు ముఖ్యఅతిథులుగా జి.చంద్రయ్య, జయేష్‌రంజన్‌లు హాజరై సత్కరించారు. అశోక్‌కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బాగ్‌లింగంపల్లిలో గానుగ నూనెలు, ఆర్గానిక్ సిరిధాన్యాలు, పప్పులు తదితర వస్తువులను సరసమైన ధరలకు విక్రయిస్తున్నందుకు అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ఆహారపదార్థాలు కల్తీ లేకుండా అందించాలనే సంకల్పంతో కార్యక్రమం నిర్వహించి, అవార్డుకు ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కల్తీలేని ఆహారపదార్థాలను విక్రయిస్తూ తమ సేవలను విస్తృతం చేస్తామన్నారు.

## విద్యార్థులు సృజనాత్మకను కలిగి ఉద్యోగవకాశాలను సాధించాలి

చిక్కడపల్లి, మార్చి 27ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాలలో బుధవారం 'మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 10కిపైగా కంపెనీలు రిలయెన్స్, రామ్‌గ్రూప్, లీమ్‌లీజ్, జీవికె, 24/7 తదితర కంపెనీల ప్రతినిధులు పాల్గొని 250 మంది విద్యార్థుల ప్రతిభ ఆధారంగా 70 మంది విద్యార్థులను ఎంపిక చేయడంతో అర్హత సాధించారు. ఈ మెగా జాబ్ మేళాను ప్రారంభించిన అనంతరం రిషికాంత్ మాట్లాడుతూ ఇలాంటి ఉద్యోగ నియామకాల ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి వీలుంటుందన్నారు

## కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

**మహేష్‌కుమార్‌గౌడ్‌కు బైరి వెంకటేశం మోచి వినతి**



మహేష్‌కుమార్‌గౌడ్‌కు వినతిపత్రం ఇస్తున్న బైరి వెంకటేశం తదితరులు

హైదరాబాద్, మార్చి 27,ప్రభాతవార్త: ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం గాంధీభవన్‌లో ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్‌మోచి మాట్లాడుతూ దళితుల్లో అత్యవంత వెనకబడ్డ ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. గత పదేళ్లుగా అనేక పోరాటాలు చేయడం వల్ల కాంగ్రెస్‌పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని ఈనేపథ్యంలోనే ఉపకులాలన్నీ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపి విజయంలో కీలకపాత్ర పోషించాయని గుర్తుచేశారు. అయితే ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో వివిధ కులాల అభివృద్ధికి కార్పొరేషన్లు ప్రకటించినప్పటికీ అందులో మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా దళితుల్లో మాల, మాదిగ, ఉపకులాలకు మూడు కార్పొరేషన్లు కాకుండా మళ్ళీ ఉమ్మడిగా ఒకే ఎస్సీ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సరికాదన్నారు. కావున సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఉపకులాలకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు నర్సింగ్ మోరే మాంగ్, మహేందర్ దుర్గే, మహార్, సిరిపాటి వేణు బుడగజంగం తదితరులు పాల్గొన్నారు.

## హిందూపులపై దాడులు జరిగితే సహించేది లేదు



వాల్‌పోస్టర్స్, కరపత్రాలను ఆవిష్కరిస్తున్న విహెచ్‌పి, బజరంగ్‌దళ్ ప్రతినిధులు

సైఫాబాద్, మార్చి 27 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి విచ్చిన తరువాత హిందువులపై దాడులు పెరిగిపోయాయని, ఈ దాడులను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని బజరంగ్‌దళ్ హెచ్చ రించింది. రాష్ట్రంలో ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రాధాన్యత కల్పిస్తూ ముస్లిం సంతుష్టీకరణ చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టువంటిదని బజరంగ్‌దళ్ ఆరోపించింది. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పండరీనాథ్, బజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు మాట్లాడుతూ రాష్ట్రంలో హిందువులపై జరుగుతున్న దాడులను అడ్డుకునేందుకు బజరంగ్‌దల్ సిద్ధంగా ఉందని, మత మార్పిడి, లవ్ జిహాద్, దేవదాయ భూములు కబ్జా తదితర విషయాల్లో హిందువులపై దాడులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెంగిచెర్ల పిట్టల బస్తీలో గిరిజనులపై దాడికి పాల్పడిన ముస్లిం ముకలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వారిని పోలీసులు కాపాడేందుకు పోలీసులు కుట్ర పన్నుతున్నారని, బాధితులను రిమాండ్ చేసి, దోషులను వదిలిపెట్టడం దుర్మార్గమన్నారు.

**23న వీర హనుమాన్ విజయయాత్ర..** హనుమాన్ జన్మోత్సవంను పురస్కరించుకుని ఏప్రిల్ 23వ తేదీన భాగ్యనగరంలో 'విజయ యాత్ర' పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ మేరకు వారు ఈ యాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్, కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జగదీశ్వర్, పగుడాకుల బాలస్వామి, వీరేశలింగం పాల్గొన్నారు.

## డీడీఎంస్ కోఫేమ్‌లో మీడియా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం



వివరాలను వెల్లడిస్తున్న డా.రమా ప్రభ తదితరులు

తార్నాక, మార్చి 27 ప్రభాతవార్త : ఉస్మానియా క్యాంపస్‌లోని దుర్గా బాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అండ్ మీడియా ఎడ్యుకేషన్ (డీడీఎంఎస్ కోఫేమ్)లో వివిధ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల చైర్మన్ డా. రమాప్రభ పేర్కొన్నారు. కళాశాలలో నిర్వహించిన సమావేశంలో రమాప్రభ మాట్లాడుతూ న్యూస్ రీడింగ్, వాయిస్ ఓవర్, డబ్బింగ్, యాక్టింగ్ తధితర అంశాల్లో సర్టిఫికెట్ కోర్సులను అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కోర్సుల తరగతులను వచ్చేనెల 5వ తేది నుంచి నిర్వస్తున్నట్లు చెప్పారు. ఆరు వారాల ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే నెల 1వ తేది చివరి రోజు అని తెలిపారు. ఇప్పటి వరకు కళాశాలల్లో అనేక బ్యాచుల్లో కోర్సులు నిర్వహించగా వారిలో అనేక మంది మంది ఉన్నత స్థానాల్లో సెటిలయ్యారని చెప్పారు. దాదాపు 28 బ్యాచ్‌లు నిర్వహించిన ప్రకాష్ రావు ఆద్వర్యంలో ఈ కోర్సులను తిరిగి ప్రారంబిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి టీవీఎల్‌డి భవాని, ప్రిన్సిపల్ ఉషా జ్యోతిర్మణి తధితరులు పాల్గొన్నారు.



జెసిబితో ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

## రోడ్డు ఆక్రమణల తొలగింపు

దుండిగల్, మార్చి 27 ప్రభాతవార్త: దుండిగల్ మున్సిపాలిటీ 26వార్డు పరిధిలోని ప్రణీత్ నేచర్ కాలనీలో 60 ఫీట్ల రహదారి ఆక్రమణకు గురైంది. కొందరూ వ్యక్తులు రహదారిని ఆక్రమించి షెట్టర్లతో కూడిన మూడు గదులను నిర్మించారు. ఈవిషయమై మున్సిపల్ అధికారులకు స్థానికుల నుండి ఫిర్యాదులు అందడంతో టిపివో సంజున బుధవారం సదరు రహదారిని సందర్శించారు. ఆక్రమణలు జరిగినట్లు గుర్తించిన టిపివో వాటిని జెసిబి సహాయంతో నేలమట్టం చేయించారు. మరో సారి ఇటువంటి ఆక్రమణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తెలంగాణాలో అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం

**ఏఐఎంఈపి వ్యవస్థాపకురాలు నౌహీరాషేక్**




సమావవేశంలో మాట్లాడుతున్న నౌహీరా షేక్, జాన్ మస్క్

హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త: రాబోయే పార్లమెంట్ ఎన్నికలల్లో తెలంగాణలోని అన్ని స్థానాల నుంచి పోటీ చేస్తున్నట్లు ఆల్ ఇండియా మహిళా ఎంపవర్మెంట్ (ఏఐఎంఈపి) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు నౌహీరా షేక్ ప్రకటించారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జాన్ మస్క్‌తో కలిసి అభ్యర్థుల తొలిజాబితా విడుదల చేశారు. ఈసందర్భంగా నౌహిరాషేక్ మాట్లాడుతూ తాను హైదరాబాద్ పార్లమెంట్‌కు పోటీ చేస్తున్నాని.. అలాగే చేవెళ్ల నుంచి ఇమామ్ హుస్సేన్, వరంగల్ నుంచి నవ్య, ఖమ్మం నుంచి శ్యాముల్, మెదక్‌నుంచి రాంచందర్‌లు బరిలో ఉంటారని తెలిపారు. మతాలకుఅతీతంగా ఆధ్యాత్మిక చింతనలో కొనసాగుతున్న వ్యక్తులకు పార్టీనుంచి టికెట్లు ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇతర పార్టీల లాగా ప్రజలను మభ్యపెట్టబోమని ఎన్నికల కమిషన్ పరిమితిలోనే అభ్యర్థులు ఖర్చుచేస్తూ ప్రజల్లోకి వెళ్తామని చెప్పారు. సాంప్రదాయ రాజకీయాలకు స్వస్తిపలికి ప్రత్యామ్నాయ పార్టీలకు అవకాశం ఇవ్వాలని ప్రజలను అభ్యర్థిస్తామని ఆమె పేర్కొన్నారు.

## మల్కాజిగిరిలో ఈటెల విజయం తథ్యం: ఆర్‌కె

కంటోన్మెంట్, మార్చి 27 ప్రభాతవార్త: మల్కాజిగిరి ఎంపీ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ఘన విజయం సాధిస్తారని కంటోన్మెంట్ బోర్డు నామినెటెడ్ సభ్యుడు జె.రామక్రిష్ణ దీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారం కోసం ఏర్పాటు చేసిన వాహనాలను, ప్రచార రథాలను బుధవారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్.కె. మాట్లాడుతూ ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు మేరకులోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లు బిజెపి కైవసం చేసుకుంటుందన్నారు. ఇందులో మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ కూడా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరిస్సింగరావ్, విజయానంద్, సతీష్, విజయ్ యాదవ్, రాజమల్లేశ్, టోపీ శంకర్, అజయ్ గౌడ్, ప్రశాంత్, శంకర్, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## డిఓ హోదాకే వన్నె తెచ్చారు : అధికారుల కితాబు



ఎల్ఐసి సిబి-1లో పదవీ విరమణ పొందిన డెవలప్‌మెంట్ ఆఫీసర్ చిల్లెర శివకుమార్‌ను సన్మానిస్తున్న ఎల్ఐసి అధికారులు, ఉద్యోగులు

నార్సింగి, మార్చి 27 ప్రభాతవార్త : హైదరాబాద్ డివిజన్ పరిధిలోని సిబీ-1 ఎల్ఐసి శాఖలో 30.ఏళ్లుగా డెవలప్‌మెంట్ అధికారిగా పని చేసిన చిల్లెర శివకుమార్ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనను బుధవారం ఎల్ఐసి ఉద్యోగులు, సిబ్బంది, ఏజెంట్లు అందరూ కలిసి ఘనంగా సత్కరించారు. 30.ఏళ్ల నుంచి ఎల్ఐసి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని, తన ప్రవర్తనతో డిఓ హోదాకే వన్నె తెచ్చారని పలువురు అధికారులు, ఉద్యోగులు కితాబునిచ్చారు. ఎంతటి కష్టతరమైన పనిని అప్పగించిన ఓర్పు, నేర్పులతో ఉత్తమ ఫలితాలను రాబట్టారని గుర్తు చేసుకున్నారు. మూడు దశాబ్దాలుగా ఆయనతో అనుబంధం ఉన్న ఉద్యోగులు, ఏజెంట్లు ఎల్ఐసిలో తమ ఎదుగుదలకు శివకుమార్ సహకరించిన తీరును గుర్తు చేసుకొని, ఇక నుంచి ఆయన సేవలు కోల్పోతున్నామని కంటతడి పెట్టుకున్నారు. గురువుగా, స్నేహితుడిగా, తమ సొంత కుటుంబ సభ్యుడిలా, సోదరుడిలా నిస్వార్థంగా మా ఆర్థికాభివృద్ధికి ఇన్నాళ్లు సహకరించిన డిఓ ఇక అందుబాటులో ఉండడం లేదని తెలిసి చాలా మంది ఏజెంట్లు బాధపడ్డారు. వందలాది మందికి మేలు చేసిన శివకుమార్ శేష జీవితం ఆనందమయంగా సాగాలని ఎల్ఐసి అధికారులు, ఉద్యోగులు, ఏజెంట్లు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి సిబి-1 సీనియర్ బ్రాంచి మేనేజర్ సుధాకర్, ఏబిఎం శ్రీనివాస్, ఉద్యోగులు సుధా గిరిధర్‌లాల్, శ్రీనివాస్, శారదా, బాలయ్య యాదవ్, సీనియర్ ఏజెంట్లు రాజారెడ్డి, శ్రీరాంశ్రీనివాస్, చంద్రమౌళి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రంగస్థల నటుడు దర్శకుడు రచయిత ఖలీమ్ అజాద్‌కు

**తెలుగు విశ్వవిద్యాలయ యువపురస్కారం : విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు**

నాంపల్లి, మార్చి 27 ప్రభాతవార్త : ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ రంగస్థల నటుడు, యువదర్శకుడు, రచయిత, సాంకేతిక నిపుణుడు మహ్మద్ అబ్దుల్ ఖలీమ్ అజాద్‌కు ఈయేడాదికిగాను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిష్టాత్మక యువరంగస్థల పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నట్లు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు తెలిపారు. ఈమేరకు బుధవారం సాయంత్రం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వదద్దనున్న విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో రంగస్థల కళలశాఖ జె.ఎల్.నరసింహారావు పేరిట నెలకొల్పిన యువపురస్కార ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కిషన్‌రావు ఖలీమ్ అజాద్‌ను ఘనంగా శాలువా సత్కరించి, యువపురస్కారంతోపాటు 10,116 రూపాయల నగదును అందజేసి ప్రసంగించారు. ఈనాటి పురస్కార గ్రహీత ఖలీమ్ జెఎల్‌శ్రీఎన్ నరసింహారావును స్ఫూర్తిగా తీసుకొని తెలుగు నాటకరంగంలో తనకంటూ ప్రత్యేక కీర్తిని పొందాలని శుభాశీస్సులందజేశారు. విశ్వవిద్యాలయ లలితకళాపీఠం అధిపతి ఆచార్య కోట్ల హనుమంతరావు అధ్యక్షోపన్యాసంలో ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా నార్వేకి చెందిన ప్రసిద్ధ నాటకరచయిత జాన్ ఫొస్సె అందించిన సందేశాన్ని చదివి వినిపించారు. రంగస్థల కళలశాఖ అసోసియేట్ ప్రొఫెసర్ డా. బిహెచ్.పద్మప్రియ రంగస్థల యువపురస్కారాలపై నివేదికను సమర్పించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆంథోనీరాజ్ వందన సమర్పణతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## వేణుగోపాల స్వామి ఆలయంలో ముగిసిన డోలా ఉత్సవాలు



చేర్యాలలోని వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మహిళలు

**చేర్యాల,మార్చి 27, ప్రభాతవార్త**

చేర్యాల పట్టణంలోని శ్రీవేణుగోపాల స్వామి దేవాలయంలో మంగళవారం రాత్రి భక్తులు వైభవంగా పూజలు,కోలాటాలు లాలీ..జోల పాటలతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శేషాచార్యులు,రాజు స్వామీలు సహజ ప్రకృతి సిద్ధమైన రంగులను స్వామి వారి ప్రసాదంగా భక్తులపై చల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు స్వామి మాట్లాడుతూ గత 60ఏళ్ళుగా ఈ ఆలయంలో డోలా ఉత్సవాలు హోలీకి ముందు రోజు మొదలుకుని మూడు రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని తెలిపారు. కార్యక్రమంలో సరోజని పద్మ, అనురాధ, శ్రీదేవి, లక్ష్మి, అన్నపూర్ణ, రేణుక, బండి గీత, వనతి, తడక లింగమూర్తి, కల్కి రమేష్, తడక లక్ష్మణ్, కనకయ్య, దేవర నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## పాఠశాలకు ఆర్వో వాటర్ మిషన్ అందజేత

**బెజ్జంకి, మార్చి 27, ప్రభాతవార్త :**

తోటి మిత్రుడు అనారోగ్యంతో మృతి చెందగా అ మిత్రుడి జ్ఞాపకార్థం తోటి మిత్రులు తాము చదువుకున్న పాఠశాలకు రూ.40 వేల విలువ చేసే అర్వో వాటర్ మిషన్‌ను అందజేసి త స్నేహబందాన్ని చాటుకున్నారు. మండలంలోని గుండారం గ్రామానికి చెందిన అశోక్‌రెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా అతని జ్ఞాపకార్థం తోటి మిత్రులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అర్వో వాటర్ మిషన్ అందించారు. అనంతరం గాగిల్లాపూర్‌లోని వృద్దాశ్రమంలోని వృద్దులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎల్లగౌడ్, ప్రిన్సిపల్ నాగమణి, రవి, మిత్రులు సాయిచరణ్, అశోక్‌బాబు,మురళి, శేఖర్,రమేష్, అనిల్,నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి వారి కల్యాణంలో పాల్గొన్న కొమ్మూరి



కల్యాణంలో పాల్గొన్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

**చేర్యాల,మార్చి 27,ప్రభాతవార్త :**

చేర్యాల మండలం నాగపురి గ్రామంలో శ్రీవేణుగోపాల స్వామి వారి కల్యాణం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి కార్యక్రమంలో పాల్గొన్నారు.అంతకు ముందు అర్చకులు కొమ్మూరికి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరుదైన ఆపరేషన్ చేసిన ప్రభుత్వ వైద్యులు



అపరేషన్ చేసి గడ్డను తొలిగించిన వైద్య బృందం

**దుబ్బాక, మార్చి 27, ప్రభాతవార్త:**

దుబ్బాక ప్రభుత్వ అసుపత్రిలో బుధవారం అక్బర్‌పేట-భూంపల్లి మండలం పోతరెడ్డిపేట గ్రామానికి చెందిన బండారి మాధవి గత సంవత్సర కాలంనుంచి కదుపునొప్పితో బాధపడుతూ దుబ్బాక ప్రభుత్వ అసుపత్రికి వచ్చారు. అమెకు అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి గర్బసంచి లోపట ఉన్న(హైబ్రాడ్ గడ్డ) ఉన్న నిర్ధారణ చేసి డాక్టర్ హేమరాజు సింగ్ అధ్వర్యంలో అరు కిలోల గడ్డని అపరేషన్ చేసి తొలించడం జరిగిందని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం మాధవి అరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. ఇంత మంచి అపరేషన్ చేసిన వైద్యులకు,సిబ్బందికి మాధవి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## స్వప్నిక రేహా ఫౌండేషన్ క్యాన్సర్‌పై అవగాహన




క్యాన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు,మార్చి 27,ప్రభాతవార్త:**

జిన్నారం మండలం బోల్లారంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సుమారు 400 మంది విద్యార్థినిలకు స్వప్నిక రేహా ఫౌండేషన్ ఫౌండర్ మహాలక్ష్మీ సౌజన్యంతో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిగత పరిశుభ్రత, తరచుగా వచ్చే ఆరోగ్య సమస్యలు, హెచ్‌పివి వ్యాక్సిన్‌పై అవగాహన పిల్లలపై సోషల్ మీడియా ప్రభావం, ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్లడం తదితర అంశాలపై ముఖ్య అతిధిగా విచ్చేసిన స్పర్శ్ కౌన్సిలర్ శ్రీమతి పద్మ శేష శారద వివరించారు. అనంతరం హిమాయత్ నగర్ రోటరీ క్లబ్ ప్రసిడెంట్ ఆనంద్ స్కూల్ అవసరాలకు ప్రింటర్, మిషన్‌ను అందించారు. స్వప్మిక రేహా ఫౌండేషన్ సభ్యులు కొండల్‌రావు, రూప,జానకి, శ్రీలత, అమ్మాయిల కోరకు ఇన్సిలేటర్‌ను అందించారు. శ్రీనివాస్ మరియు మల్లీ స్పెషాలిటి ఆస్పటల్ వారు పిల్లలకు ప్రోటిన్ బిస్కెట్లు, పంపిణి చేశారు. డిగ్నిటి డ్రైవ్ ఫౌండేషన్ ఫౌండర్ రేనీ మరియు స్నేహ హస్తం హిమబిందు పిల్లలందరికి బయోడిగ్రిడబుల్ సానిటరీ నాఫ్కిన్స్ అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపధ్యాయులు మంగిలాల్, మహిళా ఉపాధ్యాయులు ప్రతిభారాణి, రాజేశ్వరి పాల్గోన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన గణిత ఉపాధ్యాయులు సత్యం పైసాని ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలి

**-ఓటర్లను మభ్యపెట్టే వారిపై ప్రత్యేక నిఘా పెంచాలి**
**-ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం విధులు నిర్వహించాలి : సీపీ అనురాధ**



పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న సీపీ డా॥అనురాధ

**దుబ్బాక, మార్చి 27, ప్రభాతవార్త :**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో బుధవారం సిద్దిపేట సీపీ డా॥అనురాధ దుబ్బాక, భూంపల్లి, మిరుదొడ్డి పోలీసు స్టేషన్లను సందర్శించారు. అనంతరం అయా పోలీసు స్టేషన్లలో ఉన్న క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను అడిగి తెలుసుకున్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలు, పటిష్టమైన బందో బస్తుపై తగు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట సీపీ డా॥అనురాధ మాట్లాడుతూ శాంతియుత వాతారణంలో ప్రశాంతంగా, పారదర్శకంగా నిష్పక్షపాతం ఎన్నికలు నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా విధులు నిర్వహించాలన్నారు. ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల నిర్వహణకు అన్ని రకాలుగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రజలతో మమేకమై విధులు నిర్వహించాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది కుటుంబగా సమిష్టిగా విధులు నిర్వహించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా జరగకుండా అరికట్టాలన్నారు. రాజకీయ నాయకులు నిర్వహించే సభలు, సమావేశాలు, ఇంటింటి ప్రచారంపై నిఘా ఉంచాలన్నారు. మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు ప్రతి మండలంలో 24 గంటలు విధులు నిర్వహించాలన్నారు. వాహనాలు తనిఖీ చేయాలన్నారు. ప్రజలు ప్రశాంతవంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్లను మభ్యపెట్టే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. అమె వెంట సిద్దిపేట ఏసీపీ మధు, దుబ్బాక సీఐ శ్రీనివాస్, ఎస్ఐ లు గంగరాజు, రవికాంత్, పరశురామ్ తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ కౌన్సిలర్ మామిడ్ల ఇంటి ముట్టడి

**-మైనంపల్లి హనుమంతరావు,ఎమ్మెల్యే రోహిత్‌రావులపై అనుచిత వాఖ్యలు**
**-క్షమాపణ చెప్పాలని డిమాండ్ -సిగ్గు లేకుండా మా నేతలపై వ్యాఖ్యలు**
**-కాంగ్రెస్ నేతలు జీవన్‌రావు, బొజ్జ పవన్**



ఆందోళన చేస్తున్న వారిని సముదాయిస్తున్న పోలీసులు

**మెదక్ మున్సిపాలిటీ,మార్చి 27,ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ఎమ్మెల్యే రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పై మామిళ్ల ఆంజనేయులు చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ బుధవారం ఇంటిని ముట్టడించి బైఠాయించారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ చేసిన వ్యాఖ్యలపై వెంటనే క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. సుమారు గంటపాటు మామిళ్ల ఆంజనేయులు ఇంటి ముందు బైఠాయించారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ డీఎస్పీ రాజేష్, పట్టణ,రూరల్ సిఐలు అక్కడికి చేరుకొని వారికి నచ్చచెప్పారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున ఆందోళనలు చేయడం సరికాదని, ఫిర్యాదు ఇస్తే చర్యలు తిసుకుంటామని నచ్చచెప్పారు. దీంతో వారు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు జీవన్‌రావు, బోజ్జ పవన్‌లు మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావులపై మెదక్ వైస్‌రాయ్ గార్డెన్‌లో జరిగిన బిఆర్ఎస్ సమావేశంలో మామిళ్ల ఆంజనేయులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వ్యక్తిగతంగా దూషించడం మాకూ వచ్చుని, కానీ మీలా సంస్కారం లేకుండా మాట్లాడం అన్నారు. రాబోయే ఎన్నికల్లో మంచి ప్యాకెజ్ రావాలన్న ఉద్దేశంతో ఆంజనేయులు బీఆర్ఎస్ నేతల ముందు కాంగ్రెస్ నేతలను తిడితే వస్తుందన్న ఉద్దేశంతో మైనంపల్లిపై ఆరోపణలు చేశారని విమర్శించారు. 26 ఏళ్ల యువకుడిపై ఓడిపోయినా బీఆర్ఎస్ నేతలకు సిగ్గురాలేదన్నారు. పదేళ్ల అధికార అహంకారం ఆ నేతల్లో ఇంకా తగ్గలేదని విమర్శించారు. ప్రజల కోసం కృషి చేస్తున్న మైనంపల్లి కుటుంబంపై ఆరోపణలు చేసిన ఆంజనేయులు క్షమాపణ చెప్పాలని, లేకుంటే న్యాయ పరంగా పోరాటం చేసి చర్యలు తీసుకునే వరకు ఊరుకోమని హెచ్చరించారు.

## మేడిపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**యాచారం మార్చి27,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కరనత గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం ఇండి యన్ రెడ్ క్రాస్ సొసైటి జిల్లా జనరల్ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. సుమారు 100మంది సినియర్ సిటిజన్స్, దివ్యాంగులను పరీక్షించి మం దులను అందించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎస్ఎన్ రెడ్డి ,ఇండి యన్ రెడ్ క్రాస్ సొసైటి జిల్లా డాక్టర్స్,మేడిపల్లి నక్కర్త గ్రామ ఎంపి టిసి శివలిల రమేష్,పల్లె దవాఖాన మేడిపల్లి ఆఫీసర్ డాక్టర్ యశోద, ఎన్ఎంలు సుశీల, బుజ్జమ్మ,క్యాంప్ ఇన్‌చార్జ్ శ్రీశైలం, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకీ ఐఎన్‌టీయూసీ మద్దతు

**ఆమనగల్లు, మార్చి27, ప్రభాతవార్త:** కార్మికుల సంక్షేమాభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే కాంగ్రెస్ పార్టీకీ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మురహరి అన్నారు. రాష్ట్రంలోని 17 స్థానాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఐఎన్‌టీయూసీ శ్రమిస్తుందని ఆయన తెలిపారు. బుధవారం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఐఎన్‌టీయూసీ విస్తృత స్థాయి సమావేశంలో వివిధ అంశాలపై చర్చించారు. సమావేశానికీ రాష్ట్రంలోని వివిధ జిల్లాల అధ్యక్షులు హాజరైనారు. ఈసంధర్భంగా ము రహరి మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వాల హయాంలో అనేక కార్మిక చట్టాలు పురుడుపోసుకున్నాయని, కార్మికుల హక్కులను కాపాడ డంలో కాంగ్రేస్‌పార్టీ ముందుంటుందన్నారు. దేశవ్యాప్తంగా కార్మికులకు తగిన గుర్తింపునిచ్చింది కాంగ్రేస్‌పార్టీనన్నారు. కార్మికుల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న కాంగ్రేస్‌పార్టీకే ఐఎన్‌టీయూసీ అండగా ఉంటుం దన్నారు. రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే లక్ష్యంగా రాష్ట్రం లోని 17లోక్‌సభ స్థానాల్లోని అభ్యర్థుల గెలుపుకు ఐఎన్‌టీయూసీ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎంగలి ప్రసాద్, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఎల్కచేను సాయిబాబా, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శరణ్యరెడ్డి,బోరింగ్ శ్రీనివాసులు, నర్మదారెడ్డి, సైదులు, లక్ష్మణనాయక్, మాధవరెడ్డి బాలకృష్ణ, కృష్ణ, శేఖర్ తదితరులు ఉన్నారు.

## మానవ అక్రమ రవాణా అరికట్టడంపై అవగాహన శిక్షణ

**ఆమనగల్లు, మార్చి27, ప్రభాతవార్త:** మానవ అక్రమ రవాణాను అరికట్టడంలో అంగనవాడీలకు రెండురోజుల పాటు అవగాహన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని రైతువేదిక భవనం లో ఏర్పాటు చేసిన శిక్షణలో మండల పరిదిలోని అంగన్‌వాడీ కార్మికులు హాజరైనారు. ప్రజ్వల ఎన్‌జీఓ ప్రతినిధులు అక్రమ రవాణాను అరికట్టడంలో అవలంభించవలసిన మెలుకువలపై అవగాహన కల్పించారు. ఈసంధర్భంగా ఆమనగల్లు సీడీపీఓ రోజా మాట్లాడుతూ వయస్సు, లింగభేదం లేకుండా మానవ అక్రమ రవాణా సంఘటలను చోటు చేసుకుంటున్నాయని ఆమె తెలిపారు. ఆర్థిక అవసరాలు, అవయవ, లైంగిక స్వలాభం కోసం రవాణా చేసే ఘటనలు అరకట్టవలసిన అవస రం ఎంతైన ఉందన్నారు. మానవ అక్రమ రవాణాపై శిక్షణ పొందిన అంగన్‌వాడీ కార్మికులు ఈ అంశంపై ప్రజలను చైతన్య పరచవలసిన బాధ్యతను స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్స్ పార్వతి, ప్రజ్వల తెలంగాణ టీం సీనియర్ ఫాకల్టీ సురేష్, అనిల్, అంబర్‌సింగ్, మిథాలీరాజ్ తదితరులు ఉన్నారు.

## చంద్రధనలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**తలకొండపల్లి, మార్చి 27 ప్రభాతవార్త** తలకొండపల్లి మండలం చంద్ర ధన గ్రామంలో భారతరత్న అంబేద్కర్ విగ్రహాన్ని దళిత సంఘా ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. చంద్రధన గ్రామంలో గత కొన్ని సంవ త్సరాలుగా గ్రామ సచివాలయం ఆవరణలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహా న్ని ఏర్పాటు చేసి ఆవిష్కరింపలేదు. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవి ష్కరించేందుకు గ్రామ అంబేద్కర్ యువజన సంఘం దళిత బహుజ సంఘా ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.దీంతో విగ్రహావిష్కరణకు పోనుకోగా ఎన్నికల కోడ్ రావడంతో పలువురు పార్టీల జిల్లా రాష్ట్రస్థాయి నాయ కులు వెనక్కితగ్గారు. దీంతో గ్రామగ్రామంలోని ఉపాధ్యాయులు ఇరుసు రామకృష్ణతోపాటు దళిత బహుజన నాయకులు పాల్గొని విగ్రహావిష్కరణ చేశారు.

### తలకొండపల్లి గ్రామ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా బోళ్ల యాదగిరి

**తలకొండపల్లి, మార్చి 27 ప్రభాతవార్త** తలకొండపల్లి గ్రామ మత్స్య పారిశ్రామిక సంఘకార సంఘం ఎన్నికలను ఎన్నికల అధికారి వాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. తలకొండపల్లి గ్రామ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా బోళ్ల యాదగిరి, ఉపాధ్యక్షుడిగా నూకం శ్రీరాములు సెక్రటరీ ఈసారి బాలకృష్ణ డైరెక్టర్స్‌గా శ్రీరాములు హరీష్ శ్రీనివాసులు కృష్ణయ్య నాగరాజు శంకర్‌తదితరులు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బాలయ్య నర్సింహా శ్రీకాంత్ యాదయ్య గట్టు తదితరులు పాల్గొన్నారు.

### ప్రయోజనలను రక్షించే లక్ష్యంతో పనిచేయనుంది

శామిర్‌పేట మార్చి27,ప్రభాతవార్త : డిపార్ట్‌మెంట్ ఆఫ్ కన్స్యూమర్ అఫైర్స్ ది అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రెండు వినియోగదారుల ప్రయోజనాలు రక్షించే పరస్పర లక్ష్యంతో పనిచేస్తాయి.తప్పదారి పట్టించే ప్రకటనల సమస్య విషయానికి వస్తే ఎఎస్‌సిఐ సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటి రెండు మిషన్లకు ఈ లక్ష్యం ప్రధానమైనదని వెల్లడించింది.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**చిన్నశంకరంపేట,మార్చి 27,ప్రభాతవార్త:**

గత కాలంగా ఆరోగ్యం బాగాలేక మనస్థాపంతో యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధి అంబాజీపేట గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన శశికుమార్ (26) ఉప్పరి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత 15 రోజులుగా ఆనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్న ఆరోగ్యం కుదుటపడలేదు. దీంతో మనస్థాపానికి గురైన శశికుమార్ గత శనివారం పురుగుల మందు త్రాగగా, కుటుంబ సభ్యులు గమనించి భాగ్యనగరంలోని ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. బుధవారం ఉదయం చికిత్స పొందుతూ శశి కుమార్ మృతి చెందాడు. మృతుని అన్న రాజేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## మహనీయుల బాటలో పయనిద్దాం

మొయినాబాద్, మార్చి 27 ప్రభాతవార్త: మారుతున్న సమాజానికి అనుకూలంగా సోషల్ మీడియా ప్రభావితం చేస్తున్న సందర్భంలో కనుమరుగవుతున్న మహనీయుల చరిత్రను నేటి యువతరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రిటైర్డు ఐఏఎస్ అధికారి మూర్తి కె, కే.రాజా, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కోఆర్డినేట ర్ ఎస్.వరుణ్‌కుమార్ అన్నారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సం ఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజు ఆధ్వర్యంలో రూపొందించిన మహాత్మాజ్యోతిరావు పూలే వందనాలు వీడియో సాంగ్‌ను హైదరాబా ద్‌లోని లక్డీకాపూల్‌లో ఉన్న శాంతిచక్ర ఇంటర్నేషనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహాత్మా జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. అనంతరం వీడియో సాంగ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనుమరుగవుతున్న మహనీయుల చరిత్రను నేటి తరం యువతకు ఆదర్శం కావాలనే ఉద్దేశ్యంతో ఆనాడు వారు చేసిన పోరాటాన్ని ఒక పాట రూపంలో సమాజం ముందుకు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్‌కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కర్క నాగరాజు, బిసి సేన రాష్ట్ర అధ్యక్షుడు బర్క కృష్ణయాదవ్, తెలంగాణ ఉద్యమకారులు, రాష్ట్ర నాయకులు దేశమొల్ల ఆంజనేయులు, సమత సైనిక్ దళిత రాష్ట్ర అధ్య క్షుడు మాల రవీందర్, ఉస్మానియా యూనివర్శిటీ జేఏసి చైర్మన్ మందాల భాస్కర్, ప్రముఖ కవి, గాయకులు నేర్నాల కిషోర్, ప్రమోద్‌కుమార్, బిఎస్పీ రాష్ట్ర నాయకుడు దప్పు నర్సింగరావు, ఉప్పరి శ్రీనివవాస్, అప్పలరాజు, రచయిత పుట్ట శ్రీనివాస్, డైరక్టర్ అభిషేక, జంగమేకగూడెం, భిక్షపతి యాదవ్, వినయ్‌కుమార్, ప్రీతం శ్రీకాంత్, కుమ్మరి జనార్థన్, గుర్రాల భాస్కర్, బొంపల్లి ప్రవీణ్, జె.కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**ఐసీడీఎస్ సీడీపీవో శోభారాణి**

**షాబాద్, మార్చి 27, ప్రభాతవార్త :** గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో శోభారాణి అన్నారు. బుధవారం మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారంపై గర్బిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గర్బిణులు, బాలింతలు తప్పనిసరిగా ఇద్దరికి సరిపడ పౌష్టికాహారం తీసుకో వాలన్నారు. తాజా ఆకుకూరలు, పండ్లు, పాలతో పాటు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు రమాదేవి,సృజన,అంగన్‌వాడీ టీచర్లు శకుంతల, విజయలక్ష్మి, మీన, సౌభాగ్య, గర్బిణులు, బాలింతలు ఉన్నారు.

## జనహిత సేవ సమితి సేవలు ఆమోఘం

**చేవెళ్ల,మార్చి 27 ప్రభాతవార్త :** జనహిత సేవ సమితి సేవలు అమోఘమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కాంచనలత అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల చేవెళ్లలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభి రంను ప్రిన్సిపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిభిరం జనహిత సేవ సమితితో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 సమన్వయం చేసుకుని బ్లెడ్ గ్రూప్,హిమోగ్లోబిన్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. దీనిలో చేవెళ్ల ప్రభుత్వ విద్యార్థులు 150 మంది పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు మందులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కాంచనలత మాట్లా డుతూ...ఈ వైద్య శిబిరం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగమన్నారు. అందరు ఆరోగ్యం మీద శ్రద్ధ వహించాలని అన్నారు. జనహిత సేవ సమితి నరసింహా మూర్తి మాట్లాడుతూ... ఉచిత వైద్య శిభిరం ద్వారా పేద విద్యార్థు లకు వైద్యాన్ని అందించడం మా లక్ష్యమన్నారు. దీనికి ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 చేవెళ్ల సేవలు అభినందనీయమన్నారు. ఫ్రోగ్రామింగ్ ఆఫీసర్ జ్యోతి, అధ్యాపకులు అనురాధ, షేక్ మహబూబ్, రవీంద్రన్, మల్లయ్య, వైష్ణవి, సతీష్, రవీందర్, శకుంతల, వెంకటేశ్వర్లు, వీరేశం పాల్గొన్నారు.



## మల్లు రవి ఆధ్వర్యంలో మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

**తలకొండపల్లి, మార్చి 27 ప్రభాతవార్త** తలకొండపల్లి మండలం కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి నివాసంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మల్లురవి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా తనను అధిష్టానం ఎంపిక చేసిందని, అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని అందుక ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృత నిశ్చయంతో పని చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, మల్లురవికి తన సంపూర్ణ మద్దతు తెలిపారు. నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ పార్లమెంట్ అభ్యర్థి మల్లురవి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిత్తరంజన్‌దాస్ మాట్లాడతూ కొని అనివార్య కారణాలవల్ల ఇటీవల బిజెపి పార్టీలోకి వెళ్లడం జరిగిందని పార్టీలో నాకు సరైన గౌరవం లేనందున ఈ రోజులు తన సొంతగూటికి రావడం చాలా సం తోషంగా ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపించడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

## బిఆర్ఎస్‌పార్టీలో చేరిన బిఎస్పీ నాయకులు



**తలకొండపల్లి, మార్చి 27 ప్రభాతవార్త** బిఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు బండగల చందు ఆధ్వర్యంలో కొంత మంది బిఎస్పీ రాష్ట్రనాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ స్వగృహంలో హైదరాబాద్‌లో వారి సమక్షంలో బిఆర్ఎస్‌పార్టీలో చేరారు. పార్టీలో చేరిన బిఎస్పీ నాయకులు బీఎస్పీ కలకుర్తి నియోజవర్గ అధ్యక్షులు బండగల్ల చందు మరియు అసెంబ్లీ అద్వాజైర్ కొమ్ము కిరణ్ వెల్దండ మండల ఇన్‌చార్జి దుబ్బల భాస్కర్ మూడుగుల మండల ఇంచార్జి బద్దిరాజు ఆమనగల్లు మండల అధ్యక్షుడు కుప్పు మహేష్ తలకొండపల్లి మల్లేష్ సీనియర్ నాయకులు బాలరాజు బారీ ఎత్తున యువకులను ఆర్ఎస్పీ కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

## కొండ విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించుకుందాం

**మోదీ నాయకత్వాన్ని బలపరచాలి : సంగీతారెడ్డి**



**శంషాబాద్, మార్చి 27 ప్రభాతవార్త** బిజెపి చేవెళ్ల లోకసభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఆయన సతీమని సంగీతారెడ్డి బుధవారం శంషాబాద్‌లోని ముచ్చింతల్‌లో గ్రామంలో ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి గడపగడపకు వెళ్లి భారత ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. గ్రామంలోని మహిళా చిరువ్యాపారులను ఆమె కలిసి కేంద్ర ప్రభుత్వం చిరువ్యాపారులకు అందిస్తున్న రుణాల గురించి వివరించారు. కమలం గుర్తుపై ఓటువేసి బిజెపిని గెలిపించాలని సూచించారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని అత్యదిక మెజార్టీతో గెలిపఇంచాలన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య ముచ్చింతల సర్పంచ్ వడ్డే సుజాత మాజీ సర్పంచ్ బీర్ల పెంటయ్య మాజీ ఎంపిటిసి వడ్డే చంద్రయ్య బిజెపి నాయకులు గండు రాజు బీజేపీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

**శంషాబాద్, మార్చి 27 ప్రభాతవార్త** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను, స్కాలర్షిప్లను వెంటను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శంషాబాద్‌లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్ కార్యదర్శి శంకర్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ ఫీజు రీయింబ ర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 27,(ప్రభాతవార్త):** ఓటు హక్కును కలిగివున్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు జగదీశ్వర్ అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో ఓటర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండినవారు తప్పని సరిగా ఓటు హక్కును పొందాలని అన్నారు. ఓటు హక్కు కలిగిగి ఉన్న వారు తప్పని సరిగా ఓటు వేయాలని సూచించారు. ఓటు హక్కు రాజ్యాంగం ఇచ్చిన గొప్ప వరంలాంటిదని పెర్కోన్నారు. ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, సిసి రమేష్, బీఎల్ఓలు పాల్గొన్నారు.

## మల్లన్న గుడి నిర్మాణంకు దాతల విరాళం

**చేవెళ్ల, మార్చి 27 ప్రభాతవార్త :** చేవెళ్ల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్న గుడి నిర్మాణానికి చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజా ఆగిరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డిలు కలిసి రూ.30లక్షలు విరాళం అందించారు. ఈ సందర్భంగా గుడి నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ...దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దాతలను శాలువాలతో సత్కరించి, మల్లన్న స్వామి కృప ఎల్లప్పుడు వారిపై ఉండాలని ఆ స్వామిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్

**షాద్‌నగర్, మార్చి 27, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో ని 5వ వార్డు కౌన్సిలర్ కృష్ణవేణి దిలీప్‌చంద్ర బుధవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమాక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు వుతున్నా యని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలను చూసి పార్టీలో బారీగా చేరికలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాబర్‌ఖాన్, రఘునాయక్, బాల్‌రాజ్‌గౌడ్, తిరుప తిరెడ్డి, రాజు తదితరు లు పాల్గొన్నారు.

### వివక్షా పద్ధతులను నివారించడంలో ప్రోత్సహిస్తుంది

ఘట్‌కేసర్ మార్చి27,ప్రభాతవార్త : ఇళ్లల్లో పనిచేసే వారి గౌరవార్థం,వారి పట్ల చూపించే వివక్షా పద్ధతులను నివారించడంలో ప్రజలను ప్రోత్సహించడానికి కోలిన్,నంబర్ 1 గ్లాస్ ఇంటి క్లీనర్ బ్రాండ్ ప్రేరేపిత కాంపైన్‌ను ప్రారంభించింది. ఇది మనస్థత్వాల్లో ఒక కొత్త నమ్మకం మరియు మెరుపును తీసుకువచ్చే సామాజిక మార్పును ప్రోత్సహించడంపై ప్రాధాన్యతనిచ్చింది.



హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న పద్మాదేవేందర్‌రెడ్డి

## ఘనంగా హనుమాన్ దేవాలయం ప్రారంభోత్సవ వేడుకలు

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 27, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీ 2వ వార్డు పరిధిలోని కోమటిపల్లిలో బుధవారం నూతనంగా నిర్మించిన హనుమాన్ దేవాలయ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె భక్తులతో మాట్లాడారు. దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, 4వ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు, కోఆప్షన్ సభ్యుడు ఎస్.కె. అహ్మద్, నాయకులు చింతల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రేశ్వరుడిని దర్శించుకున్న సురేష్ శెట్కార్



వీరభద్రేశ్వరుడిని దర్శించుకుంటున్న మాజీ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్

**న్యాల్‌కల్, మార్చి 27, ప్రభాతవార్త:** మండలంలోని హద్నూర్ గ్రామంలో బుధవారం జరిగిన శ్రీవీరభద్రేశ్వరుడి ప్రతిష్టాపన పూజా కార్యక్రమాల్లో టిపిసిసి ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపి, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి సురేశ్‌కుమార్‌శెట్కార్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న సురేశ్ కుమార్ శెట్కార్‌ను ఘనంగా స్వాగతం పలికారు. ఇదిలాఉండగా హద్నూర్ గ్రామానికి చేరుకున్న సురేష్ కుమార్ శెట్కార్ ఎంపిపి మాజీ ఉపాధ్యక్షులు మీర్ రజియోద్దిన్ నివాసానికి చేరుకోగా కాంగ్రెస్ నాయకులు సాదరంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో శక్తివంచన లేకుండా కృషి చేయాలని, జహీరాబాద్ పార్లమెంట్ అభివృద్ధికి ప్రత్యేక కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు మీర్‌రజియోద్దిన్ శకీల్,డప్పూర్ సంగారెడ్డి, మాతం శెట్టి మధుసూదన్, సారా కిరణ్‌గౌడ్, పాదొడ్డి మల్లన్న, శంభునోళ్ల గుండారెడ్డి, మీదిబాయి నాగన్న, మీదిబాయి వినోద్‌కుమార్, మాతంశెట్టి యుగేందర్, మాతంశెట్టి ప్రవీణ్‌కుమార్, సచిన్, రమేశ్, మునీరోద్దిన్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎల్లమ్మ జాతర ఉత్సవాలు



కుప్పానగర్‌లో కొనసాగుతున్న ఎల్లమ్మ జాతర ఉత్సవాల దృశ్యం

**ఝరాసంగం, మార్చి 27, ప్రభాతవార్త:** మండలంలోని కుప్పానగర్ గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి ఎల్లమ్మ జీవిత చరిత్ర ఒకటో భాగం నాటకంలో పార్వతి పరమేశ్వరుల సమక్షంలో రేణుక ఎల్లమ్మ జమదగ్ని స్వామి కళ్యాణోత్సవం కనులపండువగా కొనసాగింది. జాతర ఉత్సవాల్లో గ్రామస్థులతోపాటు పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజాకార్యక్రమాలు నిర్వహించి దర్శించుకున్నారు. జాతర ఉత్సవాలు ప్రశాంతంగ ముగిసేలా ఆలయ కమిటి నిర్వాహకులు, గ్రామస్థులు, యువకులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు.

## కళ్యాణోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



జాతర ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**రామచంద్రాపురం, మార్చి 27, ప్రభాతవార్త:** మార్చి 30వ తేదీనుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు మందుముల గ్రామంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల ఆహ్వాన పత్రికను బుధవారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్, ఆలయ కమిటీ బాధ్యులు, మందుముల గ్రామ కురుమ సంఘం నాయకులతో కలిసి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నివాసంలో ఆవిష్కరించారు. జాతర ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 31న భ్రమరాం మల్లికార్జున కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు చేసినట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు. జాతర ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కార్పొరేటర్ వినతి చేశారు.

## నూతన వధువుకు పుస్తెలు, మెట్టెలు అందజేత

**కొల్చారం, మార్చి 27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఏటిగడ్డ మాందాపూర్ గ్రామానికి చెందిన బర్దిపురం పోచమ్మ, పోచయ్య దంపతుల కుమార్తె సబిత వివాహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరారెడ్డి పుస్తెలు, మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు వెంకట్, ప్రధానకార్యదర్శి శేఖర్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు దుర్గయ్య, మండల దళిత మోర్చా అధ్యక్షులు సుధాకర్, కల్లు వెంకట్, భాగయ్య, మాణయ్య, రాజు, శ్రీకాంత్, యువ నాయకులు రమేష్ పాల్గొన్నారు.




పుస్తె మెట్టెలు అందజేస్తున్న బీజేపీ నాయకులు

# బిసి కాలనీకి మౌలిక వసతులు కల్పించాలి

**పటాన్‌చెరు, మార్చి 27,ప్రభాతవార్త:** బొల్లారం మున్సిపల్ బీసీ కాలనీకి తక్షణమే కనీస వసతులు కల్పించాలని లేకుంటే పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరిస్తామని రెండవ వార్డు కౌన్సిలర్ వరాల గోపాలమ్మ హెచ్చరించారు. జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీసీ కాలనీలో కొన్ని రోజులుగా మంచి నీరు రాకపోవడాన్ని నిరసిస్తూ వార్డు కౌన్సిలర్ వరాల గోపాలమ్మ కాలనీ వాసులతో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బొల్లారం మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు బీసీకాలనీ 1993లో ఏర్పడిందని, కానీ నేటి వరకు మౌలిక వసతుల కల్పించడంలో గత పాలకులు విఫలమయ్యారని, ఈ కాలనిలో ఉన్న సుమారు 600 ఇండ్లు, 4000 మంది ప్రజానీకాన్ని నాయకులు, అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం స్థానికంగా వచ్చే మంచి నీరు కాని, మంజీరా నీళ్లు కాని రాలేని దుర్భర పరిస్థితి నెలకొందన్నారు. కాలనీలో విద్యుత్ వ్యవస్థ సరిగా లేక... నేటికీ వీధి లైట్లు పూర్తి స్థాయిలో ఏర్పరచలేని పరిస్థితి ఉందని చెప్పారు. సిసి రోడ్లు అంగన్‌వాడీ కేంద్రాలు, బస్తీ దవఖాన కమ్యూనిటీ హాల్, రేషన్ సరఫరా కేంద్రం, పార్కు ఇలా కనీస వసతులు కల్పించకపోవడం సిగ్గుచేటన్నారు. గతంలో స్థానిక బాడీ నుండి మొదలు పెడితే కలెక్టర్ ఎమ్మెల్యే, రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, రాష్ట్ర గవర్నర్, లోకాయుక్త కోర్టు వరకు కాలనీ సమస్యలు అనేకసార్లు వినతిపత్రం ద్వారా అందజేసినట్లు తెలిపారు. అయినప్పటికీ తమ కాలనీ సమస్యలు నేటి వరకు పరిష్కారం కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 30 సంవత్సరాలుగా ఎన్నికల సమయంలో ఓట్ల కోసం అనేక హామీలు ఇచ్చే నాయకులు, అభివృద్ధి విషయంలో మాత్రం కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని వాపోయారు ఇప్పటికైనా తమ బీసీ కాలనీలో వసతులు కల్పించకపోతే వచ్చే పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. అనంతరం కాలనీ వాసులతో కలిసి మున్సిపల్ మేనేజర్ నిర్మలారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, మహిళలు యువకులు పాల్గొన్నారు.



ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు



సన్మానిస్తున్న దృశ్యం

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తాం

### ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి

**వర్గల్, మార్చి 27, ప్రభాతవార్త :** ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది.. పవిత్రమైనదని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. పిఆర్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం గౌరారం శివారులోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఓఎస్ లిల్లీ ఉద్యోగ విరమణ అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థిని భావి భారత పౌరుడిగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైందన్నారు. గురువులు అంకితభావంతో పనిచేస్తే దేశం అన్నిరంగాల్లో పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. ఎన్నికల అనంతరం ఉపాధ్యాయ సమస్యల అన్ని పరిష్కరించడం జరుగుతుందన్నారు. భవిష్యత్‌లో ప్రభుత్వ విద్యారంగంలో పెనుమార్పులు జరగబోతున్నాయని ఉపాధ్యాయులు టెక్నాలజీకి అనుగుణంగా అప్డేట్ కావాలన్నారు. పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు అదరాసుపల్లి శశిధర్‌శర్మ, ప్రధాన కార్యదర్శి మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, మండల విద్యాధికారి సునీత, మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు కనకరాజు,కృష్ణ, సౌజన్య, మాజీ ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజం, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుభాష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, తిరుపతిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, దార శ్రీనివాస్, గాయత్రి, రజిని పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా

**చేర్యాల (దూల్మిట్ట),మార్చి 27,ప్రభాతవార్త :** దూల్మిట్ట మండలం కూటిగల్ గ్రామానికి చెందిన చెప్యాల శ్రీనివాస్ మృతిచెందడంతో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బుధవారం ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే గత కొద్ది రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన తిగుళ్ల రమేష్ ఆత్మహత్య చేసుకుని మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంటా బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## తెలంగాణకు బిఆర్ఎస్, కెసిఆరే శ్రీరామరక్ష

### ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ నాయకులు వెంకట్రామ్‌రెడ్డి

**సిద్దిపేట రూరల్, మార్చి 27, ప్రభాతవార్త :** మెరుగైన పనితీరుతోనే పిడిగా, జాయింట్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా మాజీ సిఎం కెసిఆర్ ఆశీస్సులతో పనిచేయడం జరిగిందని బిఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్సీ వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ మెదక్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థిగా తనను గెలిపించడానికి ప్రతిఒక్కరూ సైనికుల్లా పని చేయాలన్నారు. ఉద్యోగ జీవితంలో మచ్చలేని మనిషిగా పేరు తెచ్చుకున్నానని తెలిపారు. కలెక్టర్‌గా రాజీనామా చేసి ప్రజా సేవలోకి అడుగుపెట్టినట్లు తెలిపారు. మెదక్ పార్లమెంటు స్థానంలో బిఆర్ఎస్ జెండా ఎగరాలన్నారు. తెలంగాణకు బిఆర్ఎస్, కెసిఆర్ మాత్రమే శ్రీరామ రక్ష అన్నారు. ఉద్యోగిగా కాదు ఒక సమాజ సేవకునిగా పని చేశనని తెలిపారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, పార్టీ నాయకులు మారెడ్డి రవీందర్‌రెడ్డి, కడవెర్గు రాజనర్సు, రాధాకృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకట్రామ్‌రెడ్డి




మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు

## కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజు

**పటాన్‌చెరు, మార్చి 27,ప్రభాతవార్త:** కార్మికవర్గ ప్రయోజనాల కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంను గద్దె దించాల్సిన అవసరం ఎంతైన ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు, కార్మిక, కర్షక, ప్రజానీకానికి పిలుపునిచ్చారు. బుధవారం పటాన్‌చెరులోని శ్రామికభవన్‌లో జరిగిన సీపీఎం కార్యకర్తల సమావేశంలో జయరాజు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలవడం కోసమే ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అరెస్ట్‌చేశారన్నారు. ఢిల్లీతోపాటు పక్క రాష్ట్రంలోనూ ఆప్ అధికారంలో ఉండి పక్కలో బల్లెంల అడ్డుగా ఉన్నదనే సాకుతో కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం దారుణమన్నారు. రామ జన్మభూమి పేరుతో ప్రజల్లో వైషమ్యాలు పెంచుతున్నారని ఆరోపించారు. ప్రశ్నించే గొంతుకలను నొక్కుతున్నారని, న్యూస్‌క్లిక్ సంస్థ యాజమాన్యాన్ని అరెస్ట్ చేయడాన్ని తప్పు పట్టారు. ఈడి, సిబిఐలను తమ జేబు సంస్థలుగా బిజెపి వాడుకుంటుందని విమర్శించారు. నార్త్‌ఇండియాలో బిజెపికి ఎక్కువ సీట్లు రావడానికి అవకాశం లేదని, మతం సెంటిమెంట్ బిజెపి తిసుకోస్తుందని దుయ్య బట్టారు. దీన్ని కాంగ్రెస్ ఎందుకు అడ్డుకోలేక పోతుందో చెప్పాలన్నారు. దేశంలో కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలేదన్నారు. అందుకోసం బిజెపికి ఎక్కువ సిట్లు రావడానికి అవకాశం లేదన్నారు. ఇండియా కూటమికి ఎక్కువ సిట్లు రావడానికి అవకాశం ఉందన్నారు. సరళీకృత ఆర్థిక విధానాలను కార్పోరేట్ శక్తుల ఆదిపత్యాన్ని కాంగ్రెస్ ఎదుర్కోలేక పోతుందన్నారు. కేరళ,తమిళనాడు తెలంగాణ, రాజస్థాన్, పశ్చిమబెంగాల్‌లో అధిక స్థానాల్లో సీపీఎం పార్టీ పోటి చేస్తుందని, సీపీఎం పార్టీ కార్మికులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి కే రాజయ్య, సీపీఎం ఏరియా కమిటీ కార్యదర్శి వాజీద్‌అలి, కమిటి సభ్యులు నాగేశ్వరరావు, పాండురంగా రెడ్డి, బివిఆర్‌కే రాజు, వెంకట్‌రామ్‌రెడ్డి, రామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 29న సిద్దిపేట నియోజకవర్గ కార్యకర్తల సమావేశం

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేటలో ఎ ంపి ఎన్నికల సన్నాహక సమావేశం ఈనెల 29న మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కేంద్రంలోని కొ ండమల్లయ్య గార్డెన్‌లో 3 వేల మందితో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తెలిపారు. బుధవారం అయన విలేకరులతో మాట్లాడుతూ మండల, పట్టణ నాయకత్వం సమన్వయంతో పార్టీ శ్రేణులు సన్నాహక సమావేశంకు తరలివచ్చేల చూడాలన్నారు. మహిళా విద్యార్థి యువత, ఇతర గ్రామస్థాయి అనుబంధ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

# అన్ని తానై.. కుటుంబానికి తోడై...

**వికలాంగుడైన తమ్ముడు, మతిస్థిమితంలేని తల్లి**

**పెళ్లీడుకొచ్చిన ఇద్దరు చెల్లెళ్లు**

**వృద్ధాప్యంతో బాధపడుతున్న తండ్రి**

**ఆర్థికభారంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న అన్న**

**చిన్నశంకరంపేట, మార్చి 27, ప్రభాతవార్త:** నేటి రోజుల్లో కుటుంబంలోని ప్రతి ఒక్కరూ శ్రమిస్తే కాని ఇల్లు గడిచే పరిస్థితి లేదు. అలాంటిది ఒక్కడే ఐదుగురు కుటుంబసభ్యులు తనకు భారం అనికాకుండా బాధ్యతగా కాయా కష్టం చేసి కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు ఒక యువకుడు. చిన్నశంకరంపేట మండలం వెంకట్‌రావుపల్లి గ్రామానికి చెందిన రాజయ్య, యాదమ్మలకు శ్యామల, మైసమ్మ, లక్ష్మి, స్వామి. ఏసు ఉన్నారు. రాజయ్య తనకున్న అర ఎకర పొలంతో కుటుంబాన్ని నెట్టుకొచ్చాడు. కాగా భార్య యాదమ్మకు మతిస్థిమితం సరిగ్గా ఉండదు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా కుమారులు, కుమార్తెలు చదువుకు దూరంగా ఉన్నారు. రాజయ్య పెద్ద కుమార్తె శ్యామల వివాహం అప్పు చేసి జరిపించాడు. కాగా మూడెళ్లక్రితం చిన్న కుమారుడు ఏసు విద్యుదాఘాతంతో ఎడమ కాలు,చేయి కోల్పోయాడు.మూడెళ్లుగా వికలాంగుడిగా జీవిస్తూ, పింఛన్ అందించాలని అధికారులకు మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తల్లితండ్రుల వృద్ధాప్యం, దానికి తోడు తల్లి యాదమ్మకు మతిస్థిమితం సరిగా లేక పోవడం, పెళ్లీడుకొచ్చిన ఇద్దరు చెల్లెళ్లు, అంగవైకల్యంతో బాధపడుతున్న తమ్ముడు, వృద్ధాప్యంలో కళ్లు సరిగా కనబడని తండ్రి రాజయ్యను చూసు కుంటూ ఇంట్లో పెద్ద దిక్కుగా మారాడు పెద్ద కొడుకు స్వామి. ఇంట్లో పెద్ద దిక్కుగా ఉన్న స్వామి కుటుంబ భారాన్ని తన భుజ స్కందాలపై మోస్తూ కూలిపనులు చేసుకుంటూ, ఐదుగురిని పోషిస్తూ కాలం వెళ్లదిస్తూన్నాడు. తన తమ్ముడు అధికారులకు వికలాంగుడిగా కనబడటం లేదా అని రోదిస్తూ తెలిపాడు. కనీసం ఉండటానికి ఇల్లు కూడాలేదని, ఇల్లు పూరతనమైందని, అధికారులు వచ్చి ఇల్లును, తన పరిస్థితిని చూడాలని కోరాడు. ప్రజాపాలనలో తమ్ముడికి పింఛన్, ఇల్లు మంజూరు చేయాలని దరఖాస్తు పెట్టుకున్నానని, జిల్లా అధికారులు స్పందించి ఆదుకోవాలని కోరుతున్నాడు. కుటుంబ దీన పరిస్థితినిచూసి వివాహమాడటానికి ఎవరూ ముందుకు రావడంలేదని, బతుకు భారంగా, కుటుంబాన్ని నెట్టుకొస్తున్నానని స్వామి ఆవేదన వ్యక్తం చేశాడు.



వికలాంగుడైన తమ్ముడు ఏసు శిథిలావస్థలో ఉన్న ఇల్లు



మాట్లాడుతున్న రఘునందన్‌రావు

## బిఆర్ఎస్ హయాంలో వెనకబడిన మెదక్

**సంగారెడ్డి మున్సిపాలిటి మార్చి 27,ప్రభాతవార్త:** మెదక్ పార్లమెంట్ టికెట్‌ను వందకోట్లకు అమ్ముకున్నారని బిజెపి పార్టమెంట్ సభ్యులు రఘునందన్‌రావు ఆరోపించారు. బుధవారం సంగారెడ్డిలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న రఘునందన్‌రావు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో బిఆర్ఎస్‌కు అభ్యర్థి లేడా, ఇతర ప్రాంతాల వారికి టికెట్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మాజీ మంత్రి హరీష్‌రావు తనను, కలెక్షన్ కింగ్ అనడంపట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే సంగారెడ్డిలోని అంబేద్కర్ చౌరస్తా వద్దకు చర్చకు రావలని రఘునందన్‌రావు సవాల్ విసిరారు. బిఆర్ఎస్ పాలనలో మెదక్ పార్టమెంట్ ప్రాంతం వెనకబడిందని ఆయన ఆరోపించారు.పటాన్‌చెరువు ప్రాంతంలో హరిష్‌రావు అక్రమంగా మైనింగ్ నిర్వహించారని,త్వరలోనే జైలుకుపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, నాయకులు పులిమామిడిరాజు, సంగమేశ్వర్, ఒడెల మానిక్‌రావు, రాజశేఖర్, రాజు, సుధాకర్‌రెడ్డి, ద్వారక రవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అదనపు ఆదాయానికి శిక్షణ అవసరం

### నాబార్డు డిడిఎం సేసిల్ తిమోతిత



శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందించిన దృశ్యం

**కొండపాక, మార్చి 27, ప్రభాతవార్త :** మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అదనపు అదాయం పొందడానికి మగ్గం వర్క్, ప్యాబ్రిక్ పెయింటింగ్ ఎంతో ఉపయోగపడుతుందని నాబార్డు డిడిఎం సేసిల్ తిమోతి అన్నారు. బుధవారం కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం, చిన్నకిష్టాపూర్ గ్రామాల్లో ఐఆర్‌డిఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో 20 రోజులపాటు మహిళలకు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందించి అయన మాట్లాడారు. నేర్చుకున్న పనిని నిత్యం ప్రాక్టిస్ చేస్తూ ఉపయోగించుకొని అదాయం సంపాధించుకోవాలని సూచించారు. శిక్షణ పొందిన మహిళలు సొంతంగా యూనిట్‌లు ఏర్పాటు చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా రుణ సహాయం పొందాలన్నారు. కార్యక్రమంలొ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రాజలింగం, సిసిలు యాకుబ్, నాగరాజు, సిఎ కవిత, రేణుక, మంగ, అ సంస్థ కో అర్డినేటర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి : డిఇవో



ఉద్యోగ విరమణ పొందుతున్న ఉపాధ్యాయున్ని సన్మానించిన దృశ్యం

**కొండపాక, మార్చి 27, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ తప్పనిసరని డిఈఒ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం కుకునూరుపల్లి మండల పరిధిలోని మంగోల్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వి.కిష్టారెడ్డి ఉద్యోగ విరమణ సభలో ఆయన ముఖ్యతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యోగం చేస్తున్న సమయంలో మనం చేసిన సేవలు ఎప్పటి కి ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి సేవలందిస్తున్న సమయంలో చేసిన సేవల వల్లే మంచి,చెడు గుర్తింపు వస్తుందన్నారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఒ పి. శ్రీనివాస్‌రెడ్డి. అ పాఠశాల హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయ బృందం, బందారం హెచ్‌ఎం రామచంద్రం. ఉపాధ్యాయుడు ధన్‌గర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న గౌడ సంఘం నాయకులు



కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్న మండల గౌడ సంఘం నాయకులు

**కొమురవెల్లి, మార్చి 27, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం సభ్యులు 43 మందితో ఏర్పాటు చేసుకున్న నూతన కమిటీ జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో నాలుగింటిని అమలు చేసిందన్నారు. మిగతా 2 గ్యారెంటీలను త్వరలో అమలు చేయడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ సర్కారు 10 ఏళ్లలో చేయని అభివృద్ధి, సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో చేసి చూపించిందన్నారు. పేదల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధియే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. బిఆర్ఎస్ హయాంలో కెసిఆర్ కుటుంబానికి చెందిన నలుగురు రాష్ట్రాన్ని దోచుకు తిన్నారని అరోపించారు.కొమురవెల్లి మండల ఇంచార్జి మహాదేవుని శ్రీనివాస్, గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి రాజుగౌడ్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నాగపురి రాజలింగం, దేవాలయం చైర్మన్ లక్ష్మారెడ్డి, పార్టీ నాయకులు లింగంపల్లి కనకరాజు,మల్లికార్జునస్వామి దేవస్థానం డైరెక్టర్ లింగంపల్లి శ్రీనివాస్, దొడ్ల విష్ణుమూర్తి, సార్ల లింగం, శ్రీకాంత్‌గౌడ్, చింతల రమేష్, చింతల పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## పోయిన చరవాణి లభ్యం- బాధితులకు అప్పగింత

**చిన్నశంకరంపేట, మార్చి 27,ప్రభాతవార్త:** మండల పరిధి సూరారం గ్రామానికి చెందిన రమేష్, మహేష్ కొన్ని నెలల క్రితం బస్సులో ప్రయాణిస్తుండగా గుర్తుతెలియని దొంగలు వారి చరవాణిలను దొంగిలించారు. సీఈఐఆర్‌లో వారు దరఖాస్తు చేసుకోగా పోయిన చరవాణిలను తెప్పించి వారికి ఎస్ఐ నారాయణగౌడ్ అందించారు. చరవాణిలు పోయిన వెంటనే సీఈఐఆర్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఐ సూచించారు. చరవాణిలను తిసుకురావడానికి కృషిచేసిన కానిస్టెబుల్ రాజశేఖర్‌ను ఎస్ఐ నారాయణగౌడ్ అభినందించారు.



చిన్నశంకరంపేటలో చరవాణిలను బాధితులకు అందిస్తున్న ఎస్ఐ నారాయణగౌడ్